'ఆరట్టు' మహోత్సవం


శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు, ఎమ్మెల్యే

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో అయ్యప్ప ఆరట్టు మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దీక్ష దారుల భజన సంకీర్తనలు, కేరళ డోలు వాయిద్యాల మధ్య హరిహర సుతుని పల్లకీసేవ శోభాయాత్ర నిర్వహించారు. ఎమ్మెల్యే జోగు రామన్న హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి, బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయ తంత్రి సాయికృష్ణ దూబే, కమిటీ అధ్యక్షుడు సూర్యకాంత్, రవీందర్, ఈర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

కాకడ హారతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో ఆదివారం నిర్వహించిన కాకడ హారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పండరీపూర్ సాంప్రదాయాన్ని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో కొనసాగిస్తుండడం విశేషమన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని తెలిపారు.

సంక్షేమ పథకాలు ఆపేందుకు కుట్ర

● ఆదిలాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న


ఎన్నికల ప్రచారం చేస్తున్న జోగు రామన్న

కైలాస్‌నగర్: సంక్షేమ పథకాలు ఆపేందుకు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర చేస్తున్నాయని ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న ఆరోపించారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని దుర్గానగర్, న్యూహౌసింగ్ బోర్డ్, బంగారుగూడ, సుభాష్‌నగర్ కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నివర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా సమర్థవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో కల్లిబొల్లి మాటలు, బూటకపు హామీలతో రాజకీయ పబ్బం గడుపుకునేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారం, కనీస వసతుల కల్పనలోనూ పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి లేకుండా కొనసాగాలంటే, అభివృద్ధి జరగలంటే కారుగుర్తు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, విజ్జగిరి నారాయణ, అజయ్, విలాస్, ప్రవీణ్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

కైలాస్‌నగర్: బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు అమలవుతాయని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డులో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటువేసి జోగు రామన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అంతకు ముందు రవీంద్రనగర్‌లో అయ్యప్ప స్వామి పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రంగినేని శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న జోగు ప్రేమేందర్

క్లుప్తంగా

కాంగ్రెస్‌ను గెలిపించాలి


మాట్లాడుతున్న భొజ్జు పటేల్

ఉట్నూర్‌రూరల్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని ఖానాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి వెడ్మ భొజ్జు అన్నారు. ఆదివారం ఉట్నూర్‌లో రోడ్ షో నిర్వహించారు. అంతకు ముందు ఐబీ చౌరస్తాలో మాట్లాడారు. ఏజెన్సీలోని నాన్‌ట్రైబల్స్‌కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పోడు పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. చేతిగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు ఖయ్యూం, నిసార్, లాజర్ , తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ వలంటీర్ల శ్రమదానం


శ్రమదానం చేస్తున్న ఎన్‌సీసీ వలంటీర్లు

ఇచ్చోడ: ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్‌లో ఆర్మీ జవాను సంజీవ్ విగ్రహం వద్ద, సరిచెల్మ మల్లన్న ఆలయ పరిసరాల్లో బోథ్ మండలంలోని సోనాల జిల్లా పరిషత్ పాఠశాల ఎన్‌సీసీ వలంటీర్లు ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి అన్వర్ మాట్లాడుతూ.. ఎన్‌సీసీలో పని చేసే విద్యార్థులు భవిష్యత్‌లో రాజకీయాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎన్‌సీసీ వలంటీర్లు పాల్గొన్నారు.

మందకృష్ణ సభను విజయవంతం చేయండి

గుడిహత్నూర్: ఇచ్చోడ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే మందకృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రామంచల లక్ష్మణ్ ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మోదీ సర్కారు వల్ల తుది దశకు చేరుకున్న నేపథ్యంలో మాదిగలు బీజేపీని బలపర్చాలని కోరారు.

విజయ సంకల్ప సభకు తరలిన నాయకులు


సభకు వెళ్తున్న నాయకులు

నేరడిగొండ: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విజయ సంకల్ప సభకు మండల బీజేపీ నాయకులు తరలివెళ్లారు. మండల కన్వీనర్ సోనయ్య హీరాసింగ్, బోథ్ ఏఎంసీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణసింగ్, రాథోడ్ కమల్‌సింగ్, సాబ్లే కేవల్ సింగ్ ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యం

గుడిహత్నూర్: గత 30 ఏళ్లుగా ఎస్సీలు చేస్తున్న వర్గీకరణ ఉద్యమానికి న్యాయం చేయడం కేవలం బీజేపీతోనే సాధ్యమని ఎంపీపీ భరత్ అన్నారు. నిర్మల్‌లో నిర్వహించిన మోదీ సభకు వెళ్తూ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణతో ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరెల్లి మల్లేశ్, కరాడ్ బ్రహ్మానంద్, సంభాజీ చాటే పాల్గొన్నారు.

దొరికిన పర్సు అప్పగింత

కుంటాల: కుంటాలకు చెందిన ప్రైవేట్ టీచర్ దొనికెన గజ్జారాం వ్యవసాయ పనుల నిమిత్తం ఓలా వెళ్తుండగా మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో శనివారం రాత్రి తన పర్సు పోగొట్టుకున్నాడు. కాగా ఆ మార్గంలో వెళ్తున్న కుంటాలకు చెందిన అమ్మ హోటల్ యజమాని నవీన్‌కు సదరు పర్సు దొరికింది. అందులో ఉన్న వివరాల ఆధారంగా గజ్జారాం అడ్రస్ తెలుసుకొని ఆదివారం అందించారు.

ఎమ్మెల్యేగా ఆదరించండి


శ్రీనివాసరెడ్డితో సెల్ఫీ తీసుకుంటున్న యువతులు

● ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి 'కంది'

కైలాస్‌నగర్: ఎమ్మెల్యేగా ఆదరించాలని కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస రెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని ఖానాపూర్, అంబేద్కర్‌నగర్, అబ్దుల్లా చౌక్, ధన్‌గర్‌గల్లీ, శాంతినగర్, వెంకట్‌రావు కాలనీ, శాంతినగర్ ప్రగతిస్కూల్, రవీంద్రనగర్, ఓల్డ్ హౌసింగ్ బోర్డు, సుభాష్‌నగర్, టీచర్స్ కాలనీ, రాంనగర్, న్యూహౌసింగ్ బోర్డు, హన్మాన్ నగర్, దస్నాపూర్ కాలనీలలో రోడ్ షో నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలు, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ప్రచారం కోసం ఆయా కాలనీలకు చేరుకున్న ఆయనకు కాలనీవాసులు పుష్పగుచ్ఛాలు, మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.

'సిరికొండ మండలాన్ని దత్తత తీసుకుంటా'


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న గజేందర్

సిరికొండ: ఈఎన్నికల్లో తనను గెలిపిస్తే సిరికొండ మండలాన్ని దత్తత తీసుకుంటానని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడే గజాందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని చిక్‌మాన్ ప్రాజెక్టు ఎత్తు పెంచి, గేట్లు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ ఇమామ్, రంజాన్, ఇమామ్, రాజరాం, మాధవ్‌పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్/గుడిహత్నూర్: బోథ్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీలను వివరించారు. ఆరు గ్యారంటీలతోనే ప్రజలు అన్నివిధాలా అభివృద్ధి చెందుతారని గుడిహత్నూర్ మండలాధ్యక్షుడు మల్యాల కరుణాకర్ అన్నారు. మండలంలోని వైజాపూర్‌లో ప్రచారం చేశారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం


ప్రతిజ్ఞ చేస్తున్న బుద్ధిస్టులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు, ప్రతిజ్ఞ చేశారు. భారత రాజ్యాంగం రక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బౌద్ధ బిక్షులు జీవక్, పూర్ణ, ఎంపీటీసీ భీం రావ్, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, సునీల్, భవలే సత్యానంద్, పరత్‌వాగ్ దత్త, వాగ్మారే కాంరాజ్, సుద్ధోదన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ కుల, ప్రజ సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ విశిష్టతను చాటి చెప్పారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 'భారత రాజ్యాంగం- ఓటు హక్కు ప్రాముఖ్యత' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

నార్నూర్: భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శమని సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బౌద్ధ విహార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఉట్నూర్‌రూరల్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఐక్య మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సుభాశ్ బొంకంటి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

బోథ్: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొనాలలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఎదులాపురం: భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తే భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుందని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు జగన్ సింగ్ అన్నారు. ఆదివారం పిట్టలవాడ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు నితిన్, వామన్, సురేష్, బుచ్చిరాం, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి


వడూర్‌లో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

కైలాస్‌నగర్: ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆదిలాబాద్ డీఎస్పీ వి.ఉమేందర్ సూచించారు. జిల్లా కేంద్రంలోని సమస్యాత్మక ప్రాంతాలైన మహాలక్ష్మివాడ, ఖుర్షీద్‌నగర్, క్రాంతినగర్, చిల్కూరి లక్ష్మినగర్, రైల్వేస్టేషన్, శివాజీచౌక్, దేవిచంద్‌చౌక్, వన్‌టౌన్ మీదుగా కేంద్ర బలగాలు, జిల్లా స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బందితో ఆదివారం భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కె.సత్యనారాయణ, టూటౌన్ సీఐ అశోక్, రూరల్ సర్కిల్ సీఐ సైదారావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎస్సైలు, సిబ్బంది, రిజర్వ్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎస్సై సాయన్న అన్నారు. ఆదివారం మండలంలోని వడూర్, బొందిడి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు లేకుండా తమ ఓటుహక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు.

ఉట్నూర్‌రూరల్: అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల కేంద్రంలోని పాత ఉట్నూర్, పెర్కగూడ గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్లు ఉట్నూర్ సీఐ రామకృష్ణ తెలిపారు. ఆదివారం ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. బీఎస్ఎఫ్ బలగాలు, జిల్లా సాయుధ పోలీసులు, ఎస్సై మనోహర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నార్నూర్: ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ సిద్ధంగా ఉందని ఎస్సై రవికిరణ్ అన్నారు. ఆదివారం మండలంలోని నాగల్‌కొండ, తాడిహత్నూర్ గ్రామాల్లో ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. గాదిగూడ ఎస్సై మహేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని కౌఠ(బి), పొచ్చెర గ్రామాల్లో ఆదివారం పోలీసులు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజాసంక్షేమ పాలన

● బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్


ఇచ్చోడ: పార్టీలోకి ఆహ్వానిస్తున్న అనిల్‌జాదవ్


తలమడుగు: మాట్లాడుతున్న అనిల్‌జాదవ్

తాంసి/తలమడుగు/ఇచ్చోడ: బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమని బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం తాంసి, భీంపూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రచారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. తలమడుగు మండలంలోని బరంపూర్‌లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అలాగే దేవాపూర్, అర్లీ, భరంపూర్, సుంకిడి మీదుగా బైక్ నిర్వహించారు. ఇచ్చోడ మండలంలోని అడేగామ(కె) కాలనీలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఈఎన్నికల్లో ఆదరిస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామన్నారు. భారీ మెజార్టీతో గెలిపిస్తే సేవకుడిలా అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, తాంసి, భీంపూర్ జెడ్పీటీసీలు తాటిపెల్లి రాజు, సుధాకర్, కన్వీనర్‌లు నాగయ్య, అరుణ్, శ్రీధర్ రెడ్డి, రవికిరణ్ యాదవ్, కిరణ్ కుమార్, సంజీవ్‌రెడ్డి, కేదారేశ్వర్‌రెడ్డి, వసంత్ రెడ్డి, అభిరాంరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రవికాంత్, గాడ్గే సుభాష్, బద్దం పురుషోత్తంరెడ్డి, కళ్లెం సుభాష్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

బోథ్/ గుడిహత్నూర్/సిరికొండ: ఆయా మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం జోరుగా సాగుతోంది. బోథ్ మండల కేంద్రంతో పాటు సొనాల, గుర్రాలతండా, గుట్టపక్కతండా, కనుగుట్టలో తుల శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం చేశారు. గుడిహత్నూర్ మండలంలోని తోషం, లింగాపూర్‌లో నాయకులు ప్రచారం చేశారు. అనిల్ జాదవ్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిరికొండ మండలంలో బీఆర్ఎస్ నాయకులు వన్నెల అశోక్ ప్రచారం చేశారు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి

● బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు


తాంసి: మాట్లాడుతున్న సోయం బాపూరావు


బోథ్: ప్రచారం చేస్తున్న కృష్ణవేణి

తాంసి: డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని బోథ్ బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు అన్నారు. ఆదివారం భీంపూర్ మండలంలోని కరంజి(టి), గుబిడి, రాజుల్‌వాడీ, కరన్‌వాడీ, గోముత్రి, అంతర్గాం, అర్లి(టి) గ్రామాల్లో ప్రచారం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం తమ నిధులుగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కన్వీనర్ రాకేశ్‌యాదవ్, దేవారెడ్డి, రామారావు, సోయం వెంకటేశ్, అనీష్, నర్సింగ్, వెంకటేశ్, నారాయణ, గజానన్, రెడ్డి రమేశ్, స్వామి పాల్గొన్నారు.

ప్రజలు ఆదరిస్తున్నారు

బోథ్: మండల కేంద్రంతో పాటు సొనాలలో ఆదివారం సోయం బాపూరావు కూతురు సోయం కృష్ణవేణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. గ్రామాల్లో ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగుల లక్ష్మి, జివి రమణ, మెస్రం భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి హామీని అమలు చేస్తాం

● ఆదిలాబాద్ బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్


ఓటు అభ్యర్థిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి హామీని అమలు చేస్తామని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. మార్నింగ్ వాకర్స్, నడక సాధకులు, యోగా సాధకులను ఓటు వేయాలని కోరారు. బీజేపీ మేనిఫెస్టోను వివరించారు. ఆదినాథ్, చిలుకూరి జ్యోతి రెడ్డి, ఆకుల ప్రవీణ్, గొర్ల రాము, రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్, సంతోష్, గజానంద్ చారి పాల్గొన్నారు.

రూ. 100 కోట్లు దుర్వినియోగం

ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 100 కోట్ల నిధులు విడుదల చేస్తే వాటిని దుర్వినియోగం చేశారని బీజేపీ అభ్యర్థి పాయల్ శంకర్ ఆరోపించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్, మోచీగల్లి, పంజేషా కాలనీ, కోలిపురా, కుమార్‌పేట కాలనీల్లో ప్రచారం చేశారు. పట్టణ సుందరీకరణ పేరిట అందినకాడికి దండుకున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని కోరారు.

బీఆర్ఎస్, బీజేపీ హోరాహోరీ ప్రచారం


ఎదురుపడిన ప్రచార రథాలు

తాంసి: భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు హోరాహోరీగా ప్రచారం చేస్తున్నారు. ఆదివారం బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావు, బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అంతర్గాంలో ఇద్దరి ప్రచార రథలు ఎదురెదురుగా రావడంతో నాయకులు, కార్యకర్తలు హోరాహోరీగా నృత్యం చేస్తూ.. నినాదాలు చేశారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

● స్వతంత్ర అభ్యర్థి సంజీవ్‌రెడ్డి


ప్రార్థనలు చేస్తున్న సంజీవ్‌రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి అల్లూరి సంజీవ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని భీంసరి, చాందా(టి) గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. చాందా(టి)లోని రాజన్‌షా వలీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, టీపీసీసీ గంగ్రత్ సుజాత, దుబే సంజయ్, మల్లయ్య, రామారావు, దేవిదాస్, హన్మండ్లు, అఫ్సర్ పాల్గొన్నారు.

డొల్ల కంపెనీలతో కోట్లు కొల్లగొట్టారు

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాసరెడ్డి 17 డొల్ల కంపెనీలతో రూ.27 కోట్లను కొల్లగొట్టారని స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి అల్లూరి సంజీవ్‌రెడ్డి కుమారుడు హిమ అభిషేక్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంది శ్రీనివాస రెడ్డి భోగస్ కంపెనీలు, కొల్లగొట్టిన నిధుల గురించి వివరించారు. సమావేశంలో గాలి సంజీవ్ కుమార్, దేవ్‌తాడే మంగేష్, గొడం మాధవ్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన


పరిశీలిస్తున్న ముంబై ఎమ్మెల్సీ ప్రవీణ్ దడేకర్

బేల: ఈనెల 28న మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే బేలకు రానున్న సందర్భంగా హెలీప్యాడ్ ఏర్పాట్లను ఆదివారం ముంబై ఎమ్మెల్సీ ప్రవీణ్ దడేకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయల్ శంకర్ తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు దత్తా నిక్కమ్, తాక్రే మురళీధర్, బొడకుంటి రాకేశ్, విజయ్ బోయర్, రాపెల్లి శివకుమార్, జీవన్‌రెడ్డి, పోత్రాజ్ నవీన్, ధర్నే జీవన్ పాల్గొన్నారు.